క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ఆలేరురూరల్ : కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని మోసపోతున్నారన్నారు. ఎన్నికల కోడ్ ఉందనే సాకుతో అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కనకయ్య, పరుశరాములు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు ఈతాప రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల ఇబ్బందులు తీర్చాలన్నారు. .

కాంగ్రెస్‌కు రాజీనామా

రామన్నపేట : రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని పనిచేసిన నాయకులకు గుర్తింపు ఇవ్వకుండా కొత్తగా పార్టీలో చేరినవారికి పదవులు, టిక్కెట్లు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని పోతిరెడ్డిపల్లి, పారుపల్లి, ఉప్పలపహడ్, టి. రేపాక, కప్రాయపల్లి, రహీంఖాన్‌పేట పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఆడెపు అండాలు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి మంగళవారం పరిశీలించారు. వికలాంగులు ఓటు హక్కు వినియోగించడానికి వీలుగా ర్యాంప్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలి

ఆత్మకూరు(ఎం): వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పాలని ఎస్ఎఫ్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రజలను మోసం చేసే విధంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో తెలంగాణ ప్రజలకు, నిరుద్యోగులకు, యువకులకు అక్కరకు రాకుండా ఉందని విమర్శించారు. 2018 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదని, వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.

హామీల అమలులో విఫలం

ఆలేరురూరల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి నవీన్‌కుమారు అన్నారు. మంగళవారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరును స్థానిక ఎమ్మెల్యే ఎడారిగా మార్చారన్నారు. ఐదు సంత్సరాలు గడుస్తున్న.. రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. రెవెన్యూ డివిజన్ ప్రకటించలేదన్నారు. కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేదు, మంతపురి వెళ్లే దారిలో రత్నాలు వాగు, బయ్యన్న వాగుపైలపై బ్రిడ్జి నిర్మాణం చేస్తామన్న హామీలు ఏ ఒక్క హామీ నెరవేలేదన్నారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల కార్తీక్, చింతకింది సోమరుషి, వెంకటేష్, రవి, రమేష్, సిద్దులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌ఓకు సన్మానం

భువనగిరి : డీఎంహెచ్‌ఓగా నియమితులైన డాక్టర్ పరిపూర్ణాచారిని మంగళవారం రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ 3194 నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా అధ్యక్షుడు జమాల్, నాయకులు ఇస్తారి, సురేష్, వెంకటేశ్వర్లు, రాజీవ్, సత్యవతి, వసుధ, ప్రవీణ్‌కుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీ చేయాలి

తుర్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చేయాలని గొల్లకురుమ సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గొల్లకురుమల సదుస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుతం గొల్లకురుమల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయకపోతే గ్రామాల్లో ఓట్ల కోసం వచ్చే బీఆర్‌ఎస్ అభ్యర్థులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సింహ, శ్రీశైలం, సత్యనారాయణ, చంద్రయ్య, భిక్షపతి, బాబు, గోపాల్, ఐలయ్య, బాలయ్య, మహేందర్, కృష్ణయ్య, శ్రీనివాస్, బాలయ్య పాల్గొన్నారు.

వీరమల్లు యాదవ్‌కు డాక్టరేట్



మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన భీమనబోయిన వీరమల్లు యాదవ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య పర్యవేక్షణలో నిజాం రాజ్యంలో కరువులు, పర్యావరణ పరిస్థితులు (1724–1948) అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ పరిశోధనలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో తన పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ఈ పరిశోధనలో తనకు సహకరించిన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ పొందిన వీరమల్లును గ్రామస్తులు అభినందించారు.

ఆలేరులో గులాబీ జెండా ఎగురవేస్తాం

- ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట : కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: యువతే బీఆర్‌ఎస్ పార్టీకి బలమని.. ఆలేరులో మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదగిరిగౌడ్, కోమటిరెడ్డి యువసేన జిల్లా అధ్యక్షుడు ధార నవీన్ నేత, యూత్ కాంగ్రెస్ నాయకులు బీమగాని రవీందర్, మల్లాపురం గ్రామానికి చెందిన పుచ్చుల రాజు, బరిగే సురేష్, గుండాల మండలం పాచిల్లకు చెందిన సిరిపురం సైదులు, పందుల వెంకటయ్య, వెల్మజాలకు చెందిన మాజీ సర్పంచ్ మేకల రమేష్, సంగి రాజేష్, ఎనగందుల ఎల్లయ్యలు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంగారు తెలంగాణలో భాగస్వాములు అయ్యేందుకు యువత కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామాలు చేసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. 2023 ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు స్పందనే లేదన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఎండీ ఖలీల్, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, గుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు బండ రామస్వామి, బండి వాసుగౌడ్, లఖాన్, జమాల్, సంజీవ, కర్రె బీరు మల్లయ్య, పిట్టల రాజు, ఉచ్చింతల రమేష్, దాసరి శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ మండడి రామకృష్ణారెడ్డి, ఎంఏఎంసీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, జెడ్పీటీసీ కొలుకొండ రాములు, సర్పంచ్ పందల రేఖ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

తుర్కపల్లి: బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటెయ్యాలి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన పలువురికి కండువాల కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధిని ప్రజలను గమనిస్తున్నారన్నారు. చెరువులకు జలకళ తెచ్చి కళకళ లాడించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రజలంతా మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీతను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లోకుల నర్సింహులు, యాట అంజయ్య, యూత్ అధ్యక్షుడు దొంతుల సతీస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సందెల రమేశ్, మంతపురి నరేశ్, యూత్ ప్రెసిడెంట్ సీత మహేశ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీయస్ చైర్మన్ నర్సింహారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు తేజస్వి నిఖిల్, రాజనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతీరాం, భూసాని వెంకటేశ్, ఉపసర్పంచ్ సీత రాజు, జాలిగం కృష్ణ, బాల్‌నర్సింహ, గణేశ్, పనగట్ల లక్ష్మన్, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

రామన్నపేటను మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రామన్నపేటను అభివృద్ధికి కృషి చేశానని మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం రామన్నపేట మండలకేంద్రంలోని బీసీ కాలనీ నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే గులాబీజెండాను చేత పట్టానన్నారు. కష్టపడి పనిచేసే వారిని పాతరేసే సంస్కృతి కాంగ్రెస్‌కు ఉందని విమర్శించారు పట్టణంలో రూ .30కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు కొనసాగాలంటే తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామియాదవ్, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, చైర్మెన్లు నంద్యాల భిక్షం రెడ్డి, బొక్క మాధవరెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, నాయకులు పున్న జగన్మోహన్, బందెల రాములు, రామిని రమేష్, పోతరాజు సాయి, జాడ సంతోష్, కిషన్, ఎండీ ఆమేర్, ఇనాయతుల్లాబేగ్, అల్లయ్య, ఆముద లక్ష్మన్, సమ్మయ్య, అస్లాంబేగ్, రఘు, లవనం రాము, ఖదీర్, శ్రీకాంత్, ఉపేందర్, కుమార్, జాల అమరేందర్‌రెడ్డి, శివ, రాజు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నిర్మిస్తున్న గంగా భవానీ దేవాలయం నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మందుల సామేల్ మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో దత్తప్పగూడెం గ్రామసర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, గ్రామ రైతు కోఆప్షన్ మెంబర్ గంగమల్లు, వార్డుమెంబర్ తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించాలి



భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ఇంటింటికీ వివరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పాక రమేశ్‌యాదవ్, చుక్క శంకరయ్య, దేవరపల్లి జంగారెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, పవన్, శ్రీశైలం, బాలరాజు, రాజేశ్, అభి, భానుప్రసాద్, శ్రీధర్, కిరణ్, నవాజ్, ప్రసాద్, ప్రశాంత్‌రెడ్డి, శ్రవన్‌రెడ్డి, నవీన్‌తో పాటు పలువురు హైదరాబాద్‌లోని కుంభం అనిల్‌కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, తోట శ్రీనివాస్, పానుగంటి లింగస్వామి, టింగిల్‌కార్ వెంకటేశం, శనిగారం పాండు, తిరుమలేశ్, సురేశ్, సందీప్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భువనగిరి రూరల్ : మండలంలోని రామచంద్రాపురం, చందుపట్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు మంగళవారం డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్, శ్రీశైలం, సీహెచ్ బాలరాజు, రవికుమార్, సురిపంగ రవి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

వలిగొండ : కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బూత్ స్థాయి మండల ఇన్‌చార్జ్ కుంభం శ్రీరాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నరసాయగూడెం, నాగారం,గొల్లపెల్లి, నేమిలేకాల్వ, గోకారం, వర్కట్‌పెల్లి, సంగం గ్రామాల్లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతికార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ , పాశం సత్తిరెడ్డి, పల్సం సతీశ్, బెలిదె సునీత నాగేశ్వర్, గరిసె రవి, బోళ్ల శ్రీనివాస్ , బద్దం సంజీవ రెడ్డి, దైవాదీనం, తీగల కిష్టయ్య, శనిగారపు పాండు, తుమ్మల శ్రీను, పల్లెర్ల సుధాకర్, కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం



కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చౌదర్‌పల్లి, మాచన్‌పల్లి, నాయకుని తండా, కాండ్లకుంట తండా, చీకటిమామిడి, మర్యాల, పల్లిగుండ్ల తండాలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను నిలువుదోపిడి చేస్తున్న కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. సీఎం కేసీఆర్ దళితులకు దళిత బంధు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా బీసీ బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బంధులాంటి పథకాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. అనంతరం మర్యాల బీఆర్‌ఎస్ నాయకులు ఈదులకంటి దయాకర్, చౌదర్‌పల్లిలో పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేష్, మోకు మధు సూధన్ రెడ్డి, ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, ఎనంగడ్ల సుధాకర్, మండల మహిళ అధ్యక్షురాలు ధనావత్ సునీత, తిరుమల కవితా వెంకటేష్‌గౌడ్, యంజాల కళ,ముద్దం శ్రీకాంత్ రెడ్డి, మర్రి ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, శ్రీహరి నాయక్, మాందాల రామస్వామి, ఈశ్వర్, జూపల్లి శ్రీకాంత్, నందరాజ్, శ్రావణ్ ప్రసాద్‌రెడ్డి, బుడుమ మల్లేష్, శ్రీశైలం, సంజీవ రెడ్డి, మోటే రమేష్, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గెలవాలని కోరుతూ గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుండె సిద్దులు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి, కేశవులు, శ్రీశైలం, భాస్కర్ రెడ్డి, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ మాటలు ప్రజలు నమ్మరు

భువనగిరి రూరల్ : కేసీఆర్ మాయ మాటలు ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు చిదురప్ప సువర్ణా రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిజమైన రైతుల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టేందుకు ధరణి పోర్టల్ తీసుకొచ్చారన్నారు. బీఎన్ తిమ్మాపూర్, అప్పానాయక్ తండాలకు చెందిన ప్రజల నుంచి వేలాది ఎకరాల భూములను లాక్కొని వారిని నిరాశ్రయులుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలుతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ మద్దతుగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో చిరంజీవి, మల్లికార్జున్, రాజు, గౌరమ్మ, లక్ష్మి, పద్మ, బాలమణి పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలి



బీఫామ్ చూపిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ ఆలేరు, భువనగిరి అభ్యర్థులు

భువనగిరిటౌన్ : ధర్మ సమాజ్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలవాలని ఆ పార్టీ భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల అభ్యర్థులు నల్లా నరేందర్, రాసాల వినోద్ యాదవ్ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారాధన్ మహారాజ్ మొదటి విడతగా 53 మందిని అభ్యర్థులను ప్రకటించారన్నారు. రాష్ట్ర జనాభాలో 93 శాతం ఉన్న బీసీ ,ఎస్సీ,ఎస్టీల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు. టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. తమ పై నమ్మకంతో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎంపిక చేసినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు గలయ్య, లింగస్వామి, నర్సింగ్, శివ, మహేష్, శ్రీకాంత్, రాకేష్, సాయి, శ్రీకాంత్, ప్రవీణ్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాహనాల తనిఖీలు



ఆత్మకూరు(ఎం) : వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆత్మకూరు(ఎం): ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మండలంలోని కప్రాయపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ దొమ్మోటి నాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.

నగదు పట్టివేత

మోత్కూరు : పట్టణంలోని పోతాయిగడ్డ వద్ద సోమవారం అర్ధరాత్రి స్థానిక పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పట్టణానికి చెందిన ఎడ్ల చంద్రశేఖర్ తన కారులో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1,76,500 నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మంగళవారం వెల్లడించారు.

రాజాపేట: మండల కేంద్రంలోని నెమిల క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం రూ.1,04,160 నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆలేరుకు చెందిన శరత్‌కుమార్ బైక్‌పై రాజాపేటకు వెళ్తుండగా సరైన ఆధారాలు చూపని కారణంగా అతడి వద్ద నుంచి ఆ నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన నగదును డీటీఓ కార్యాయంలో డిపాజిట్ చేస్తామని తెలిపారు.

వలిగొండ: మండల కేంద్రంలోని తొర్రూర్ చౌరస్తాలో మంగళవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా.. చౌటుప్పల్ మండలంలోని పెద్దకొండూరుకు చెందిన పాక కిష్టయ్య తన బైక్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.2,38,500 నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరైన ఆధారాలు చూపకపోవడంతో పట్టుబడిన నగదును భువనగిరి డీటీఓ వద్ద జమ చేయనున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.

అడ్డగూడూరు: మండల పరిధిలోని చిర్రగూడూరు -తొర్రూర్ హైవేపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద మంగళవారం వాహనాల తనిఖీల్లో భాగంగా అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామానికి చెందిన షీలా మహేష్ వద్ద రూ.1,30,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

మోటకొండూర్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ద్విచక్రవాహనంలో మనోహర్ అనే వ్యక్తి రూ.65వేల నగదు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తేజంరెడ్డి తెలిపారు. వాటికి సరైన పత్రాలు లేనందున జిల్లా విజిలెన్స్ కమిటీకి అప్పగిస్తామన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో పోలీసుల తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి ఎలాంటి ధ్రువపత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.58వేలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదును నల్లగొండలోని ట్రెజరీలో జమ చేయనున్నట్లు సీఐ దేవేందర్ తెలిపారు.

రామన్నపేట : రామన్నపేట శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తరలిస్తున్న రూ. 87వేల నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎం.లక్ష్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



రాచకొండలో కృష్ణారెడ్డికి బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

సంస్థాన్ నారాయణపురం : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర రాచకొండ, కడిలబావితండా, తుంబాయితండా, చిమిర్యాల, శేరిగూడెం, కంకణాలగూడెం, మహ్మదాబాద్ గ్రామాల మీదుగా మంగళవారం సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు గూడూరు వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, కాత్రోత్ రవి, జక్కడి చంద్రారెడ్డి తదితరులున్నారు.


కేంద్ర పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న సోము వీర్రాజు

భువనగిరి, యాదగిరిగుట్ట: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ సోము వీర్రాజు అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో, యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేంద్రం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఆయా సమావేశాల్లో బీజేపీ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, శ్రీకాంత్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్య, సీఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, అశోక్, దళిత మోర్చా జాతీయ నాయకులు వేముల అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, మాజీ కౌన్సిలర్ పంచెద్దుల బలరాం, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమా శంకర్‌రావు, మండల అధ్యక్షులు నల్లమాస శేఖర్, సుధాకర్‌గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్టు సత్తయ్యకు నివాళి



మెట్టు సత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన మెట్టు సత్తయ్య అంత్యక్రియలు మంగళవారం జరిగాయి. అంత్యక్రియల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ యాకరి నర్సింగ్‌రావు పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శంకరమ్మ కిష్టయ్య, ఉపసర్పంచ్ హంసబాలరాజు, నాయకులు ఐతరాజు భిక్షపతి, కాసుల సత్యనారాయణ, దిండు శశాంక్, బస్వయ్య, మాధవరెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా సత్తయ్య అంత్యక్రియల్లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు మక్తాల రమేశ్‌గౌడ్, దిండు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గంధమల్ల కోటయ్య(55) మృతి చెందాడు. దీంతో మంగళవారం మాజీ గిడ్డంగుల చైర్మన్ మందుల సామేల్ కోటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబానికి సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

జీతాలు చెల్లించడం లేదని ఆందోళన



విధులు బహిష్కరించి కంపెనీ బయట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, కార్మికులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దోతిగూడెం పరిధిలో గల కెమిక్ లైఫ్ సైన్సెస్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి కంపెనీ యాజమాన్యం మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం ఉద్యోగులు విధులు బహిష్కరించి కంపెనీ బయట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నెల 15లోపు వేతనాలు చెల్లిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చి మోసం చే సిందన్నారు. దసరా పండుగ సమీపిస్తుండటంతో వేతనాలను చెల్లించాలని కోరిన స్పందన లేదన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పగిళ్ల స్వప్న కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు. జీతాలు చెల్లించకపోతే కంపెనీకి తాళం వేస్తామని హెచ్చరించారు.

భర్తను గెలిపించాలని భార్య ప్రచారం

యాదగిరిగుట్ట: ఆలేరు ఎమ్మెల్యేగా తన భర్త బీర్ల ఐలయ్యను గెలిపించాలని కోరుతూ ఆయన భార్య బీర్ల అనిత మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలను ఆమె ఓటర్లకు తెలియజేస్తూ బీర్ల ఐలయ్యను గెలిపించాలని మహిళలకు బొట్టు పెట్టి మరీ కోరారు.



మహిళను ఓటు అడుగుతున్న బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల అనిత

సంక్షిప్త సమాచారం

బీఆర్‌ఎస్ గ్రామ ఇన్‌చార్జ్‌ల నియామకం

రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రతీ గ్రామానికి ఇద్దరు చొప్పున పార్టీ ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి తెలిపారు. సమావేశంలో ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, నాయకులు సీహెచ్ వెంకట్‌రాం రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, భాస్కర్‌గౌడ్, వీరేషం, జెల్ల భిక్షపతిగౌడ్, తిరుమలేష్, జశ్వంత్, సంతోష్‌గౌడ్, సిద్దులు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాయ దశరథ జన్మదిన వేడుకలు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, పోతంశెట్టి రవీందర్, కర్నాటి ధనుంజయ్య, పార్టీ ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, కౌన్సిలర్లు జనగాం కవితా నర్సింహ్మాచారి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోత్కూరు : బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపులో తమవంతు పాత్ర పోషించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని దాచారం, పాటిమట్ల, సదర్శాపురం గ్రామాల్లో జరిగిన బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్‌రెడ్డి, బి.కళ్యాణ్‌చక్రవర్తి, మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి, టి.మేఘారెడ్డి, మాజీ సర్పంచ్ వస్తాద్, తిరుమలేష్, కుమారస్వామి, నాగయ్య పాల్గొన్నారు.

పాలెం శివకృష్ణకు అంతర్జాతీయ స్థాయి అవార్డు

భూదాన్‌పోచంపల్లి : మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేసిన ఎస్‌కే ఫౌండేషన్ చైర్మన్, ఇండో ఇన్‌ఫ్రా డెవలపర్స్ సీడీడీ డాక్టర్ పాలెం శివకృష్ణ మంగళవారం దుబాయ్‌లో జరిగిన ఏషియన్ అరబ్ ఎడ్యుకేషన్ అండ్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో అంతర్జాతీయ స్థాయి గోల్డెన్ అచీవర్ అవార్డును అందుకున్నారు. శివకృష్ణకు అవార్డు రావడం పట్ల ఫౌండేషన్ ప్రతినిధులు చింతల రామకృష్ణ, సైదుగాని స్వామి, శనిగారం జగదీశ్వర్ హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యతల స్వీకరణ

మోటకొండూర్: మండలంలో ముగ్గురి జేఎల్‌ఎంల నూతన పోస్టింగ్‌ను మంగళవారం ఏడీఈ (అడిషనల్ డివిజనల్ ఇంజనీర్) సూర్యనాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. బొట్ల నరేష్ ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి, వంగపల్లి నర్సింహ కాటేపల్లి గ్రామానికి ఎండీ వాదిద్ మోటకొండూర్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా బాధ్యతలను స్వీకరించారు.